# భయంకర పరిశోధన



వేణూ చాలా డిటెక్టివ్ కథలు చదివాడు.

డిటెక్టివ్ పుస్తకం ఏది వచ్చినా, ముందు కొనేవాళ్ళలో ముఖ్యుడు వేణూ!...అర్ధరాత్రిహత్య, అమావాస్యహత్య," గదిలో హత్య, నదిలో హత్య, కొండమీదహత్య, బండమీదహత్య, మేడమీద హత్య, ఓడమీద హత్య, ఆ హత్య...ఈ హత్య.... నీ...హత్య...నాహత్య... అబ్బబ్బ... ఎన్నో హత్యలు చదివాడు వేణూ!

ఇక శవాలకయితే... లెక్కే లేదు! ... కిటికీలో శవం, అద్దంలో శవం, అటకమీద శవం, శ్మశానంలో శవం, తలలేని, శవం, కాళ్లులేని శవం, చచ్చిన శవం, బతికినశవం, మొండిశవం, శిఖండి శవం, కుర్చీలోశవం, బీర్చీలో శవం, గూట్లోశవం...కుళ్ళినశవం, నీ.. శవం...నాశవం...చెప్పొగా...వాటికయితే...లెక్కే లేదు. వేణూ ఇట్లోనూ, బీరువాలోనూ, పెట్టెల్లోనూ ... అన్నీ శవాలే...! అన్నీ హత్యలే...!!

ఐతే, ఇన్ని నవలలూ, కథలూ...చదివిన వేణూ...ఒక్క...డిటెక్టివ్ పుస్తకం అయినా ...రాయలేక పోవడం.... చాలా విచారించవలసిన విషయం!...వీళ్ళంతా ... ఇంగ్లీషు పుస్తకాల కాపీగాళ్లు...అంటాడు వేణూ! అమెరికాలో...ఏదో మూల హత్య జరిగిందని...ఏ గార్డనరో రాస్తే.. దాన్ని కాఫీ కొట్టి...మద్రాస్ మౌంట్ రోడ్ లో అనో, బెజవాడ గవర్నర్ పేటలో అనో రాస్తాడు ఓ.. ఖూనీకోర్! ఖూనీకోర్ రచయిత పేరులెంకి!—ఇలా డిటెక్టివ్ రచయితల్ని దుయ్యబడతాడు వేణూ, మిత్రుల దగ్గర... నడి బజార్ లో!

"పోనీ...నువ్వో డిటెక్టివ్ నవల రాయరాదూ!" అన్నాడు రామూ.

"ఇప్పుడు కాదు! అటెమ్టిస్తే తప్పకుండా రాస్తాను! నే చెప్పొగా!—వీళ్లలా ...కాపీ బ్రతుకు బతికం మనం! నిజంగా పరిశోధనచేసి, సహజంగా కథ రాస్తాం!...వేణూ పుస్తకం బజార్లోకి వచ్చిందంటే మిగతా డిటెక్టివ్ పుస్తకాలన్నీ మూలపడాల్సిందే...!" అన్నాడు వేణూ, రెండు చేతులూ...రెండు జేబులో ఉంచుకొని.

"ఔనాను...అటువంటి కథే రాయాలి!" అన్నాడు నవ్వుతూ రామూ.

"నా పుస్తకం...మరీ అంతగా ... అర్ధరూపాయి అయితే, అంత బాగోదేమో! ఓ రూపాయి అయితే, క్లాస్ గా ఉంటుంది! ఏమంటావ్?..."అన్నాడు వేణూ, సిగిరెట్టు ముట్టించి—

"కాదూ...మరి!... అర్ధరూపాయి అయితే బొత్తిగా పరువు పోతుంది!" అన్నాడు రాము వెటకారంగా!

"ఒరే...రామూ! నా డిటెక్టివ్ నవల ఎన్ని వందల పేజీలు ఉంటే బాగుంటుంది?..." అని అడిగాడు వేణూ.

"ఓ మూడొందలూ...!" అనేసి ఊరుకున్నాడు రామూ.

"అబ్బ...మూడొందలే...!" అన్నాడు కొంచెం బిగ్గరగానే వేణూ.

"గొడవ చేయకయ్యా...!" అన్నారు ఎవరో!

"సినిమా కొచ్చి మాటలేంటో?..." అన్నారు మరొకరు.

"తర్వాత మాట్లాడుకుందాంలేరా!" అన్నాడు రామూ.

రామూ కూడా వాళ్ళలో కలిసిపోయాడు కానీ...లేకుంటే, వాళ్ళిద్దర్నీ...సినిమా హాల్లోనే హత్యచేసి ఉండేవాణ్ని-అనుకున్నాడు వేణూ.

సినిమా విడిచిపెట్టేరు—"ఏమిట్రా...! గొప్ప...డిటెకివ్ పిక్చరన్నావ్! ఊరకబొడుస్తుందనుకున్నాను!! అసలు పిక్చర్లో సస్పెన్సే...లేదు! చప్పగావుంది కథ!..." అన్నాడు విసుక్కుంటూ వేణూ, చిత్రం గురించి

అసలు వేణూ...చిత్రం చూస్తేకదా!... అలా అనడం కూడా...ఓ గొప్ప! తన విమర్శవిని, ఎవరేనా సంతోషించేరేమో... అని నలుగురు వైపూ చూశాడు వేణు. వేణూ వైపు ఎవరూ చూడలేదు.

ఓనాడు కాలేజీలో ... ప్రశ్న వేస్తే, పాఠం చదవకున్నారేమో అని... పాఠం చదివిన బాపతు అని...వాళ్ళకి కూడా తెలుసు కేమో...మరి!

"రామూ...నే వస్తారా!...గుడ్ నైట్!!" అని, ఇంటికి బయలుదేరాడు వేణు

ఆవేళ అమావాస్య! వీధిదీపాలుకూడా.. గుడ్డిగా కునుకుతున్నాయి మెల్లగా నడుస్తున్నాడు ఏమేమో ఆలోచిస్తూ వేణూ. ఇంతలో 'అమావాస్య హత్య' గుర్తుకు వచ్చింది. గుండె ఝల్లుమంది! ఆ కథలో—వచ్చిన చెంచయ్య 'హీఁహీఁ...' అంటూ ఎదురుగా వచ్చి నుంచున్నట్టు అయింది!

"శ్రీ...శ్రీ..ఆ...ంజనేయం ..!ప్ర... ప్ర..." అని వణికేడు వేణూ! -అమెరికాలో డిటెక్టివ్ నవలలురాసే డిటెకివ్ లంతా....రాత్రిపూట తిరిగి, పగటిపూట కథలు రాస్తారని—విన్నాడు. ఔను, తానొక డిటెక్టివ్ కదా, అలాభయపడితే... ఎలా? కథలో విషయానికే యింత భయపడితే, నిజంగా హత్యజరిగితే - శవాన్ని చూడొద్దూ?... అందుకని కొంత ధైర్యాన్ని తెచ్చుకున్నాడు.

ఇంతలో బ్రహ్మాండమయిన కేసు దొరికింది! సందులోకి వెళ్ళబోతూండగా— ఇద్దరు దొంగలు, దొరలు వేషంలోనే ఉన్నారు, ఓ ఇంటిగోడ ఎక్కుతున్నారు. అది చూశాడు వేణూ!

ఒకడి చేతిలో అయితే, ఏదో తళ... తళ...మెరుస్తోంది! కత్తే అయివుండాలి!!

వీళ్ళిద్దరూ-ఆ ఇంట్లో ఎవర్నో 'హత్య' చేసిరాస్తారని నిర్ధారణ చేసుకున్నాడు వేణూ!

మొదటివాడు బూటువిప్పి, చేతో పుచ్చుకొని...గోడ ఎక్కేడు. రెండోవాడు నెమ్మదిగా తలుపుతట్టేడు. ఎవరూ మేలుకున్నట్టులేదు! ఇద్దరూ ఇంట్లోకి వెళ్ళారు.

ఇద్దరూ లోపలకు వెళ్ళగానే-వేణూ ఆ ఇంటిదగరకు వెళ్లి...రెండోవాడు సగం కాల్చిపారేసిన సిగరెట్టుని తీసి జేబులో పెట్టుకున్నాడు. ఆ తర్వాత ఆ చీకట్లో

(43 వ పేజీ చూడండి)

పిళ్లా సుబ్బారావుశాస్త్రి

## మెజారిటీ ఓటు

పిచ్చాసుపత్రి చూడబోయిన ఒక పెద్దమనిషి, అక్కడ హఠాత్తుగా తన మిత్రుణ్ణి చూచి విస్తుబోయాడు.

"నీకు పిచ్చేమిటోయ్. ఎవరేనా నవ్విపోతారు" అన్నాడు.

"అదే నేనూ అనేది. లోకానికి పిచ్చెక్కిందని నేను చెప్పాను. వాళ్ళంతా నాకే పిచ్చెక్కిందన్నారు."

"తరవాత ?"

"ఏముంది. మెజారిటీ ఓటు నాకు వ్యతిరేకంగా పడింది."

---

"నాకుతోచింది చెప్పాను. తరువాత నీ ఇష్టం"

"అదికాదురా, ఓవేళ మరో చెంబు తెచ్చినా మనదగ్గిర తాడు లేదుగా"

"లేకపోతే, నేను మా ఇంటికి వెళ్ళి నీళ్ళు తెస్తాను" వేణుఅన్నాడు.

ఇద్దరు మిత్రులు తిరిగి గదిలోకి వెళ్ళారు. ఆ దృశ్యం చూసేసరికి వాళ్ల గుండె ఆగినంత పనిఅయింది. తెల్లపిల్లి చల్లగా పాలు తాగుతున్నది. కిష్టాయి, వేణుని చూడగానే అమాంతం కిటికీలోంచి దూకి బయటికి పారిపోయింది.

"ఇంకా గిన్నెలో పాలు తాగలేదులే! గ్లాసులో ఉన్నవి మాత్రమే ఖాళీచేసింది"

"ఇంకొంచెంసేపు ఉన్నట్లయితే ఈ పాలుకూడా మనకి దక్కేవి కావు, అదృష్టవంతులం."

కిష్టాయి ఓ క్షణంసేపు తర్వాత అన్నాడు. "మన ఇద్దరం ఈ పంచదార వేసుకుని చెరి కాసినిపాలు తాగుదాం. రేపు మా అమ్మని అడిగి హాయిగా పాలకోవా చేయించుకుందాం. ఏమంటావు?"

వేణు అవునన్నట్లుగా తల త్రిప్పాడు.

ఇద్దరు మిత్రులు పాలుతాగే ప్రయత్నంలో పడ్డారు. ★

---

## భయంకర పరిశోధన

(19వ పేజీ తరువాయి)

వెరికి.... వెరికి ఓ చీపురుపుల్ల సంపాయించాడు. ఆ చీపురుపుల్లతో...భూమిలో పడ్డ అడుగుల్ని జాగ్రత్తగా కొలిచి, రెండు ముక్కలూ జేబులో వుంచుకున్నాడు.

మళ్ళా యథాప్రకారంగా వచ్చి, సందు మలుపులో చాటునుంచున్నాడు.

ఇంతలో-'దొంగ...దొంగ...' అన్న అరుపులు వినిపించేయి! చుట్టు ప్రక్కల వాళ్లంతా లేచినట్టుంది.

దొంగలిద్దరూ పరిగత్తడం మొదలెట్టారు. వేణూ వాళ్లనిపట్టుకోవాలని అనుకున్నాడు-కానీ, ధైర్యం చాలిందికాదు! అయినా దొంగలే దొరికితే, పరిశోధనఏముందీ ?

'దొంగా...పట్టుకో' అన్న అరుపులు దగ్గరకొచ్చేసేయి-వేణూ దొంగలు ఎటు వెళ్లారో చూద్దామని, చాటునుంచి పరిగత్తాడు !

చాటునుంచి పరిగత్తిన వేణుమీద, గుంపుగా జనం పడ్డారు. దొంగలు నిర్భయంగా పారిపోయారు! 'కొట్టండ్రా... కొట్టండి!' అని - వేణూని చితకకొట్టేరు అంతా!...వాళ్లకి మాత్రం తెలుసా ఆయన దొంగకాదనీ-డిటెక్టివ్ వేణూ అని!

'తాడు తీసుకురండి!...స్తంభానికి కట్టేద్దాం!!' అన్నాడు ఒకడు. వేణూ, తాను దొంగకాదని చెప్పాలని అనుకున్నాడు కానీ, నోటంట మాటరాలేదు.

"వెధవ...అవతారం...ఎలా ఉందో చూడండి!" అన్నారెవరో!

"మొన్న రాత్రికూడావీ డేనండీ...వస్తా!" అన్నాడొకాయన.

'తెప్పరిల్లి' తనకథంతా చెప్పాడు వేణూ! చీపురుపుల్లల్నీ, సిగిరెట్టు ముక్కనీ .. ఋజువుగా చూపించాడు! అంతా ఘక్కున నవ్వేరు!

"దొంగలొస్తే చీపురుపుల్లతో అడుగులు కొలవడం ఏవిటీ? దొంగా అని కేకేస్తే బావుణ్ను గా!" అన్నారొకరు. వేణూ సిగ్గుతో తల దించుకున్నాడు. పాపం వేణూ! నిజంగా ఇది చాలా భయంకర పరిశోధన !! ★

